# ఆత్మగౌరవాన్ని గెలిపించాలి

- అందోల్‌లో అహంకారులకు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్



జోగిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్, నవంబర్ 8 : అందోల్‌లో జరుగనున్న ఎన్నిక పార్టీల మధ్య కాదని, అహంకారం.. ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నదని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఆత్మగౌరవం ఎదుట అహంకారం నిలబడదన్నారు. అందోల్ అసెంబ్లీ స్థానానికి బుధవారం మొదటిసెట్ నామినేషన్ వేసిన ఆయన స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతితో కలిసి విలేకరులతో మాట్లాడారు. అందోల్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్య కాదని, వలస పాలకుల అహంకారం, స్థానిక ప్రజల ఆత్మగౌరవం మధ్య పోటీగా అభివర్ణించారు. ఈ పోరులో స్థానిక నినాదం, ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న తనను గెలిపిస్తే అందోల్‌ను మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# బీజేపీకి బిగ్ షాక్..

- బీఆర్ఎస్‌లో చేరిన సంగారెడ్డి జడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య
- ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు
- బాబూమోహన్ తీరుపై బాలయ్య అసంతృప్తి
- ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బాలయ్య



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న జడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య, పక్కన ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అందోల్, నవంబర్ 8 : అందోల్ నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. బీజేపీ వైఖరి, ఆ పార్టీలోని మరో నేత బాబూమోహన్ తీరుపై కొద్ది రోజులుగా అసంతృప్తితో ఉన్న సంగారెడ్డి ఉమ్మడి పరిషత్ మాజీ చైర్మన్ బాలయ్య బీజేపీకి రాజీనామా చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో బాలయ్య చేరారు. ఆయనతో పాటు అనుచరులు బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ బాలయ్యకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీపై ప్రజలతోపాటు ఆ పార్టీ నాయకులకు నమ్మకం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ వెంటే మేమంతా అంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రం లో అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మన దగ్గర అమలు చేస్తున్న పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమిక్కులు చేసినా అందోల్ నియోజక వర్గంలో డిపాజిట్లు కూడా రావన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన కొత్త నాయకులు, పాత నాయకులు సమిష్టిగా పనిచేస్తూ అందోల్ గడ్డపై క్రాంతికిరణ్ గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్‌ప్రమోషన్ కార్పొరేషన్‌చైర్మన్ మఠం భిక్షపతి, నాయకులు జైపాల్‌రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో కార్యాచరణ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 8 : రెండు రోజుల్లో తన కార్యాచరణ ప్రకటిస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి బుధవారం నారాయణఖేడ్‌లోని మా ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యకర్తల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటానన్నారు. తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పని చేసినప్పటికీ 1994లో టికెట్ ఇవ్వలేదని, ఆయన మరణానంతరం 2018లో తిరిగి టికెట్ ఇవ్వకపోగా ఇప్పుడు మరోసారి టికెట్ ఇవ్వకుండా అవమానించడం బాధాకరమన్నారు. వృత్తిపరంగా డాక్టర్‌నైన తాను తమ కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తల కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నానని, తన తండ్రి ఆశయాల కోసం కృషి చేస్తున్నానన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకే తన నిర్ణయం ఉంటుందన్నారు.

# మంత్రి కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం



ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

సంగారెడ్డి అర్బన్, నవంబర్ 8 : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజి మైదానంలో బుధవారం నిర్వహించిన ప్రజా అశీర్వాదసభకు బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి బీఅర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీపులు, బైక్‌లపై సుమారు 5వేల మంది కార్యకర్తలు పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి గంజి మైదానం వరకు ర్యాలీగా వచ్చారు. ర్యాలీలో సంగారెడ్డి నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ పట్నం మణిక్యం, విజందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చింతా సాయినాథ్ పాల్గొన్నారు.

# చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నిజాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట, నవంబర్ 8 : మండలంలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో మాజీ ఉప సర్పంచ్ జన్జూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు బుచ్చయ్య, కొత్తగొల్ల ప్రభాకర్, నాగయ్య, అంజయ్య, ప్రభు, యామ్మ, ఉడుముల మహేశ్, ఉడుముల శ్రీనివాస్, మంగలి బాల్‌రాజ్, అంజయ్య, వినయ్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, నిజాంపూర్ ఎంపీటీసీ మాధవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ కరుణాకర్, నేతలు రాజశేఖర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నామినేషన్లు

జహీరాబాద్/ పటాన్‌చెరు, నవంబర్ 8 : జహీరాబాద్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నలుగురు అభ్యర్థులు బుధవారం నామినేషన్ పత్రాలు అందజేశారు. బీఎస్పీ అభ్యర్థిగా జంగం గోపి, స్వతంత్ర అభ్యర్థులుగా ఆశప్ప, శివశంకర్, సజ్జాపురం రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు.

**పటాన్‌చెరులో రెండు నామినేషన్లు**


పటాన్‌చెరు నియోజకవర్గంలో మొత్తం 16 మంది 17 నామినేషన్లు వేశారు. బుధవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఘనపురం వేణుగోపాల్, మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎంసీపీఐ) అభ్యర్థిగా దానయ్య తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి దేవుజాకు అందజేశారు.

## పోచారం కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 8 : పటాన్‌చెరు మండలం పోచారంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలం చెందిన పంచాయతీ కార్యదర్శి సంగీతను కలెక్టర్ శరత్ బుధవారం సస్పెండ్ చేశారు. పోచారం పంచాయతీలో సర్వేనెంబర్ 62లోని ప్రభుత్వ భూమి, నక్కవాగు బఫర్‌జోన్‌లో జరిగిన అక్రమ కట్టడాలను అరికట్టడంలో నిర్లక్ష్యం చేసినందుకు కార్యదర్శిపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. సర్వే చేసి ప్రభుత్వ భూమితోపాటు నక్కవాగు బఫర్ జోన్‌లో హద్దులు నిర్ణయించాలని ఆర్డీవో, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈని ఆదేశించారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోచారం పంచాయతీని కలెక్టర్ ఆదేశించారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే

- అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించండి
- విపక్షాల మాయమాటలకు మోసపోవద్దు
- నర్సాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి



బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి

హత్నూర, నవంబర్ 8 : కాంగ్రెస్‌కు ఓట్లేస్తే కష్టాలను కొనితెచ్చుకోవడమేనని, అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించి బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హత్నూర మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి పార్టీలో నాయకులు, కార్యకర్తలకు విభేదాలు ఉండడం సాధారణమేనని, విభేదాలను పక్కనపెట్టి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు అడగడానికి వస్తున్నారని, ఓటర్లు అప్రమత్తంగా ఉండి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. సీఎం కేసీఆర్ తక్కువ కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం పథకాలను విజయవంతంగా అమలుచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసి ప్రజా సంక్షేమానికి కృషి చేశారని, మరోసారి సునీతారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ వెంకట్‌రాంరెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహులు, జడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, దుర్గారెడ్డి, శివశంకర్‌రావు, రవి, అర్జున్, సుధాకర్, వీరస్వామిగౌడ్, నర్సింహారెడ్డి, సతీశ్, అజ్మత్‌అలీ, అజీస్, ఇబ్రహీం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.